ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 08.09.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పంజాబ్ లో వరద పరిస్థితిని సమీక్షించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఆ రాష్ట్రంలో పర్యటించనున్నారు.
2. మన దేశాన్ని మరోసారి ప్రపంచ వ్యాపార విజ్ఞాన కేంద్రంగా మార్చాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పౌరులను కోరారు.
3. బిజెపి ఎంపీల శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంపీలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.
4. ఆసియా కప్ హాకీ ఛాంపియన్షిప్ టైటిల్ ను భారత జట్టు నాలుగవసారి గెలుచుకుంది.

------------------------

**PUNJAB-PM VISIT**

పంజాబ్ లో వరద పరిస్థితిని సమీక్షించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఆ రాష్ట్రాన్ని సందర్శిస్తారు. వదలకు దెబ్బతిన్న ప్రజలకు గరిష్ట స్థాయిలో సహాయం అందించేందుకు క్షేత్రస్థాయిలో ఆయన పరిస్థితని సమీక్షిస్తారు. ప్రధానమంత్రి పర్యటన గురించి వివరిస్తూ పంజాబ్ బిజెపి అధ్యక్షుడు సునీల్ జాకార్డ్ సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం పంజాబ్ ప్రజలకు అండగా ఉందని ఆయన చెప్పారు. అంతకుముందు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా రాష్ట్రాన్ని సందర్శించి వరద పరిస్థితిని అంచనా వేశారని ఆకాశవాణి జలంధర్ విలేఖరి తెలియచేస్తున్నారు. అదనంగా రెండు కేంద్ర అంతర్మంత్రిత్వ శాఖ బృందాలు కూడా వరద నష్టాన్ని అంచనా వేసేందుకు పంజాబ్ సందర్శించాయి.

**NSD**

------------------------

**PREZ. - EEPC EARLY**

మన దేశాన్ని మరోసారి ప్రపంచ వ్యాపార విజ్ఞాన కేంద్రంగా మార్చాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పౌరులను కోరారు. న్యూఢిల్లీలో జరిగిన ఇంజనీరింగ్ ఎగుమతుల ప్రమోషన్ కౌన్సిల్ (EEPC) ప్లాటినం జుబ్లీ వేడుకల లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ మరింత స్వావలంబన సాధించాల్సి ఉందని, ఎగుమతిలో రాణించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ముర్ము స్పష్టం చేశారు. కోవిడ్ కాలంలో ఆత్మనిర్భర్ భారత్‌కు వేసిన పునాదులు నిరంతరం ఫలితాలు అందిస్తున్నాయని అన్నారు.

**SB PREZ – DROUPADI MURMU**

**NSD**

-------------------------

**BJP Parliamentary Party**

తదుపరి తరం జిఎస్‌టి సంస్కరణలపై ఒక తీర్మానాన్ని బిజెపి పార్లమెంటరీ పార్టీ న్యూఢిల్లీలో జరిగిన పార్టీ ఎంపీల వర్క్ షాప్‌లో ఏకగ్రీవంగా ఆమోదించింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ సమర్పించిన ఈ తీర్మానంలో, ఈ సాహసోపేతమైన పౌర-స్నేహపూర్వక చర్యకు ప్రధానమంత్రిని అభినందించారు. జిఎస్‌టి రేటు తగ్గింపును వినియోగదారులకు అందించాలని తయారీదారులు వ్యాపారులకు ఈ తీర్మానం సందేశమిస్తోంది. బిజెపి ఎంపీల శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈరోజు ప్రసంగిస్తారు. రెండు రో ల వర్క్ షాప్ నిన్న పార్లమెంట్ కాంప్లెక్స్ లోని బాలయోగి ఆడిటోరియంలో ప్రారంభమైంది. వర్క్ షాప్ సందర్భంగా బిజెపి ఎంపీలకు రేపు జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ఓటింగ్ విధానాలపై ప్రాథమిక శిక్షణ కూడా ఇస్తారు. వర్క్ షాప్ మొదటి రోజు తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ...

**S/B- KIREN RIJIJU**

**NSD**

-------------------------

**SC- SIR HEARING**

బీహార్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ను సవాల్ చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ జరపనుంది. ఎన్నికలు జరగనున్న బీహార్ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరపాలని ఎన్నికల కమిషన్ జూన్ 24వ తేదీన తీసుకున్న నిర్ణయాన్ని ఈ పిటిషన్లలో సవాలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాలియ బాగ్చిలతో కూడిన ధర్మాసనం రాష్ట్రీయ జనతా దళ్ అఖిలభారత మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ తదితర పార్టీలు ఇచ్చిన వివరణనను ఈరోజు పరిశీలిస్తుంది.

**NSD**

-------------------------

**J&K-OPERATION GUDDAR**

జమ్మూ & కాశ్మీర్‌లోని దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఈ ఉదయం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఉగ్రవాదుల ఉనికిపై నిర్దిష్ట సమాచారం ఆధారంగా, కుల్గాం జిల్లాలోని గుద్దర్ అటవీ ప్రాంతంలో ఆర్మీ, సిఆర్‌పిఎఫ్, జమ్మూ & కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా కార్డన్, సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారని పోలీసు ప్రతినిధి తెలిపారు.

అనుమానిత ప్రదేశానికి పోలీస్ బలగాలు చేరుకోగానే, అక్కడ దాగి ఉన్న ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఇరువర్గాల మధ్య కాల్పులు జరిపారని ఆయన అన్నారు. ఇప్పటివరకు, ఇరువైపులా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం.

**NSD**

-------------------------

**BIHAR MUKHYAMANTRI MAHILA ROZGAR YOJANA**

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన అనే కొత్త పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద, రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుండి ఒక మహిళకు ఆమె ఎంచుకున్న వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఆర్థిక సహాయం అందిస్తారు. ఆర్థిక సహాయంలో మొదటి విడతగా ఎంపిక చేయబడిన ప్రతి మహిళ తాను ఎంచుకున్న ఉపాధి కార్యకలాపాలను ప్రారంభించడానికి ప్రత్యేక నగదు బదిలీ DBT ద్వారా 10 వేల రూపాయలు అందుకుంటారు.

**NSD**

-------------------------

## TRUMP RUSSIA-UKRAINE

రష్యా-ఉక్రెయిన్ వివాదం త్వరలోనే పరిష్కారమవుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మాట్లాడతానని, సంక్షోభాన్ని పరిష్కరించడానికి యూరోపియన్ నాయకులు కూడా అమెరికాను సందర్శించనున్నట్లు ట్రంప్ విలేకరులకు చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ వివాదం సంవత్సరాలుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే...

**NSD**

-------------------------

## IMD WEATHER

రాజస్థాన్, గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మధ్యప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, ఉత్తరాఖండ్‌లలో రెండు నుండి మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. జమ్మూ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, మధ్య మహారాష్ట్రలలో కూడా రాబోయే మూడు నుండి నాలుగు రోజుల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, జార్ఖండ్, కేరళ, మహే, తెలంగాణలో రేపటి వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలియజేసింది.

**NSD**

-------------------------

## J&K - NATIONAL HIGHWAY

జమ్మూ కాశ్మీర్‌లో 270 కిలోమీటర్ల పొడవైన వ్యూహాత్మక జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి పై (NH-44) రోడ్డు పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున వరుసగా ఏడవ రోజు కూడా వాహనాల రాకపోకలను మూసివేశారు. అనేక ప్రాంతాలలో ఈ  పనులు జరుగుతున్నాయని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. పూర్తిగా పునరుద్ధరించే వరకు ఈ హైవేపై ప్రయాణాన్ని

ఆపివేయాలని ప్రజలను కోరారు. ఉధంపూర్‌లోని జఖేని నుండి శ్రీనగర్ వైపు, జఖేని, బాలి నల్లా మధ్య రోడ్డు దిగ్బంధనం కారణంగా శ్రీనగర్ వైపు హైవే మూసివేశారు.

**NSD**

-------------------------

**ASIA CUP HOCKEY FINAL**

ఆసియా కప్ హాకీ ఛాంపియన్షిప్ టైటిల్ ను భారత జట్టు నాలుగవసారి గెలుచుకుంది. బీహార్ లోని రాజ్ గిర్ హాకీ స్టేడియంలో నిన్న జరిగిన ఫైనల్ లో సౌత్ కొరియా పై 4-1 గోల్స్ తేడాతో భారత జట్టు గెలిచింది. దీనితో 2026 లో నెదర్లాండ్స్ లో జరగనున్న ఎఫ్ ఐ హెచ్ పురుషుల హాకీ ప్రపంచ కప్ పోటీలకు కూడా భారత జట్టు అర్హత సాధించింది. విజేతలైన జట్టులో క్రీడాకారులకు మూడు లక్షల రూపాయలు చొప్పున నగదు బహుమానం ఇవ్వనున్నట్లు హాకీ ఇండియా సంస్థ ప్రకటించింది. జట్టు సహాయ సిబ్బందికి కూడా లక్షల రూపాయల చొప్పున నగదు బహుమానం లభించనుంది.

**NSD**

-------------------------

**Prime Minister**

2025 ఆసియా కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు అద్భుతమైన విజయం సాధించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. నిరుటి విజేత దక్షిణ కొరియాను ఓడించినందున ఈ విజయం మరింత ప్రత్యేకమైందని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ విజయం భారత హాకీ క్రీడకు, క్రీడాకారులకు గర్వకారణమని ప్రధానమంత్రి అన్నారు. మన దేశ క్రీడాకారులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశానికి మరింత కీర్తిని తీసుకురావాలని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**NSD**

-------------------------

**Manipur, Security forces**

మణిపూర్‌లో నిన్న నిర్వహించిన శోధన కార్డన్ ఆపరేషన్లలో భద్రతా దళాలు వివిధ ఉగ్రవాద గ్రూపులకు చెందిన ఆరుగురు కార్యకర్తలను అరెస్టు చేశారు. మణిపూర్‌లోని టెంగ్నౌపాల్

జిల్లాలోని ఇండో-మయన్మార్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో భద్రతా దళాలు పిఎల్ఎకు చెందిన ఇద్దరు, కెసిపి (ఎంఎఫ్ఎల్), యుఎన్ఎల్ఎఫ్ (కె) కు చెందిన ఒక్కొక్క కేడర్‌ను అరెస్టు చేశాయని మణిపూర్ పోలీసులు తెలిపారు.

**NSD**

-------------------------

The BJP Parliamentary Party has unanimously adopted a resolution on Next Gen GST Reforms during the party MPs workshop in New Delhi. The resolution, presented by Commerce and Industry Minister Piyush Goyal, congratulated Prime Minister for this bold and citizen-friendly move and expressed the gratitude to the people. The resolution called upon manufacturers and traders to pass on GST rate cut to consumers. Prime Minister Modi will address the valedictory session of BJP MPs training programme today. The two-day workshop started at the Balyogi Auditorium in Parliament complex yesterday.

During the workshop, BJP MPs will also be given basic training in voting procedures for the Vice Presidential election, scheduled to take place tomorrow. Talking to the media after the first day of the workshop, Parliamentary Affairs Minister Kiren Rijiju said, Prime Minister was present in all the training sessions. Mr. Rijiju said that MPs from NDA parties will also join the workshop today.

**[S/B- KIREN RIJIJU -38 SECS ]**

**<><><>**

In Manipur, Security forces arrested six cadres of different militant groups during search and cordon operations conducted yesterday. According to Manipur Police, Security forces arrested two cadres of militant groups, PLA, one cadre each of KCP(MFL) and UNLF(K) near Indo-Myanmar International Border in Tengnoupal district of Manipur.

**<><><>**

Bihar Chief Minister Nitish Kumar has launched Mukhyamantri Mahila Rozgar Yojana, a new scheme aimed at providing employment opportunities to women. Under this scheme, one woman from every family in the state will be provided financial assistance to start a business of her choice. As the first installment of financial support, each selected woman

will receive 10,000 rupees via DBT to start her chosen employment activity.

**<><><>**

Prime Minister Narendra Modi will visit Punjab tomorrow to review flood situation. Punjab BJP President Sunil Jakhar said, as the Prime Minister is deeply concerned about the flood situation, he is visiting the state to take stock of the deluge. Meanwhile, the situation in Punjab is gradually coming under control. The border state, has lost 46 lives till date. About 2000 villages and over 3.87 lakh people have been impacted by floods. Rescue and relief operations are underway.

**<><><>**

India lifted the Men’s Asia Cup Hockey title, defeating Korea 4-1 in the final at Rajgir in Bihar. With this emphatic win, India not only claimed the coveted Asia Cup crown but also secured qualification for the 2026 Hockey World Cup to be held in the Netherlands and Belgium.

<><><>

**MN DP-II 08-09-25**

**TRUMP RUSSIA-UKRAINE**

U.S. President Donald Trump has expressed confidence that Russia-Ukraine conflict will be settled shortly. Trump told reporters that he will speak to Russian President Vladimir Putin and European leaders are also scheduled to visit America to discuss strategies for resolving the crisis.The Russia-Ukrain conflict has been going on for years.

Since the Republican leader did not provide further details, it remains unclear whom he was referring to regarding the upcoming visit to Washington. The White House has also not offered any clarification on the matter.

**ANKIT/SAKSHI/NET/1048HRS**

**SJ MP-I 08-09-2025**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Rajasthan and Gujrat today. IMD predicted heavy rainfall over Madhya Pradesh, Odisha, Sub Himalayan

West Bengal, Sikkim, Tamil Nadu, Puducherry, Karaikal and Uttarakhand from two to three days. The weather agency said that light to moderate rainfall is also likely over Jammu, Himachal Pradesh, Punjab, Madhya Maharashtra during the next three to four days. According to IMD, Andhra Pradesh, Bihar, Karnataka, Jharkhand, Kerala and Mahe and Telangana can experience thunderstorms accompanied with lightning and gusty winds till tomorrow. Meanwhile, light to moderate rainfall is also expected in Delhi-NCR today.

**AKSHIT/ISHANI/0707**

**MN::DIVYA DP-I 08.09.2025**

**J&K - NATIONAL HIGHWAY**

In Jammu and Kashmir, the 270-kilometre-long strategic Jammu-Srinagar National Highway (NH-44) remains closed for vehicular movement for the seventh consecutive day due to ongoing restoration work at multiple blocked stretches. Our Correspondent reports that restoration is underway, and authorities have urged the public to avoid travel on the highway until it is fully restored. The highway remains closed from Jakheni in Udhampur towards Srinagar and vice versa due to a blockage between Jakheni and Bali Nallah.

Meanwhile, Union Minister Dr. Jitendra Singh stated that National Highways Authority of India teams are working round the clock to clear the blockade at Thard and Bali Nallah in Udhampur district. He added that clear weather is aiding the restoration efforts, and traffic movement may resume by late evening.

**<><>N. GULSHAN RAINA /JAMMU/MAIL/1125 HRS.**

**MN DP-I 08.09.2025**

**PREZ. - EEPC EARLY**

President Droupadi Murmu today urged the citizens to make India the center of global business and knowledge once again. The President said this while addressing the Platinum Jubilee Celebrations of Engineering Exports Promotion Council (EEPC) in New Delhi. President Murmu stressed upon the need for the Indian economy to be more self-reliant and excel in export. She said that the foundations laid for Atmanirbhar Bharat during the Covid era have been continuously delivering. She added that a key

dimension of Atmaribhar Bharat should be where the impact of global instability is felt the least upon the national economy.

**<><>ADARSH/AKSHIT/1157**

**MN::DIVYA DP-I**

**08.09.2025**

**J&K-OPERATION GUDDAR**

In Jammu & Kashmir, an encounter broke out between security forces and terrorists in South Kashmir's Kulgam district this morning.

A police spokesperson said that on the basis of specific information about the presence of terrorists, a joint cordon and search operation was launched by Army, CRPF and Jammu & Kashmir police in GUDDAR forest area in Kulgam district.

He said as the forces personnel reached the suspected spot, the hiding terrorists fired upon indiscriminately triggering gunfight between the two sides.

Till now, no casualties on either side have been reported.

**Further details are awaited.**

<>**TARIQ RATHER /SRINAGAR /MAIL/1020 HRS.**